క్లుప్తంగా

ఇంటింటి సర్వే 98శాతం పూర్తయింది



మాట్లాడుతున్న ఆర్డీవో హనుమానాయక్

మంథని: మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బుధవారం ఆర్డీవో హనుమానాయక్ ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో ఏమైనా మార్పులు, తప్పులుంటే అభ్యంతరాలు తెలపాలన్నారు. గ్రామ పంచాయతీల వారీగా ఇంటింటి సర్వే 98శాతం పూర్తయిందని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామపంచాయతీ కార్యాలయల్లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ



తనిఖీ చేస్తున్న అధికారులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ప్రధానమైన రాజీవ్‌రోడ్డు వెంట ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, మెస్‌లలో బుధవారం ఫుడ్‌సేఫ్టీ అధికారి అనూష తనిఖీలు నిర్వహించారు. హోటళ్లు, బిర్యానీ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి శాంపిళ్లను సేకరించారు. వాటిని లాబొరేటరీకి పంపిస్తామని ఆమె తెలిపారు. నాణ్యమైన సరుకులు వినియోగించి ఆహార పదార్థాలు తయారు చేయాలని సూచించారు. నాసిరకం సరుకులను వినియోగించినా, ఫ్రిజ్‌లో నిల్వ ఉంచి పాడైపోయిన వాటిని అందించినా చర్యలు తప్పవన్నారు.

కేసీఆర్, కేటీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

గోదావరిఖని: మెడికల్ కళాశాలలో అత్యధిక ఉత్తీర్ణత శాతం రావడాన్ని హర్షిస్తూ బుధవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫ్లెక్సీకి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరిద్దరి కృషితోనే ఈ ప్రాంతానికి మెడికల్ కళాశాల మంజూరైందన్నారు. మొదటి ఏడాది వచ్చిన ఫలితాల్లో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తిగత రక్షణపై అవగాహన



మట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాలు ఉపయోగించుకోవడంపై అధికారులు అవగాహన కల్పించారు. స్వచ్ఛతాహీ సేవా–2024 కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తిగత రక్షణ పరికరాల ఆవశ్యకత, వాటిని వాడడంలో నిర్లక్ష్యం వహిస్తే సంక్రమించే వ్యాధుల గురించి కామ్ ఫౌండేషన్ ప్రతినిధులు నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బందికి వివరించారు. నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, కామ్ ఫౌండేషన్ ప్రతినిధి చిన్నికృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్, హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

రోడ్లను ఆక్రమిస్తే చర్యలు

సుల్తానాబాద్: రోడ్లను ఆక్రమించుకొని ఇంటి నిర్మాణం చేస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి అన్నారు. పట్టణంలోని మార్కండేయ కాలనీలో అక్రమంగా రోడ్డును ఆక్రమించుకొని నిర్మాణం చేసే క్రమంలో బుధవారం వాటిని ట్రాక్టర్ ద్వారా చదును చేయించారు. మున్సిపల్ వార్డు స్పెషలాఫీసర్లు, సిబ్బంది ఉన్నారు.

పంపిణీకి సిద్ధంగా విత్తన పల్లికాయ

జూలపల్లి: సబ్సిడీపై విత్తన పల్లికాయ అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి తంబ ప్రత్యూష తెలిపారు. స్థానిక సాయిదుర్గ ఉమెన్స్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. కిలో రూ.110 కాగా, సబ్సిడీ పోగా రూ.74 చెల్లించాలని సూచించారు. 20కిలోల బస్తాకు రూ.1480 చెల్లించాలని, రైతులు ఆధార్, భూమి పాసుబుక్ తీసుకెళ్లి తెచ్చుకోవాలని పేర్కొన్నారు.

ఎండుతెగులుపై అప్రమత్తంగా ఉండాలి



ధర్మారం: పొలాన్ని పరిశీలిస్తున్న అధికారి



పెద్దపల్లిరూరల్: పంట పరిశీలిస్తున్న ఏవో అలివేణి

ధర్మారం: వరి చిరుపొట్ట దశలో వచ్చే బ్యాక్టీరియా ఆకు ఎండుతెగులుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి బండరాజు సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామ శివారులోని వరిపొలాలను ఆదివారం ఆయన పరిశీలించారు. వ్యవసాయ విస్తీర్ణాధికారులు సతీశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రంగాపూర్, రాఘవాపూర్ తదితర గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయాధికారి అలివేణి ఏఈవోలతో కలిసి పంటలను పరిశీలించారు. ఎండుతెగులు సోకిన పంట పొలాలకు యూరియా మోతాదుకు మించి వాడొద్దని సూచించారు. ఏఈవోలు సువర్చల, శిరీష, కల్పన ఉన్నారు.

ప్రణాళికాబద్ధంగా పట్టణాభివృద్ధి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మమత

పెద్దపల్లిరూరల్: పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టామని మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ వెంకటేశ్, ఏఈ సతీశ్‌తో కలిసి నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో ప్రధాన కూడళ్లను సుందరీకరించాలని నిర్ణయించగా పలు కూడళ్లను అభివృద్ధి చేశామన్నారు. మిగతా వాటిని దశల వారీగా చేయనున్నట్లు పేర్కొన్నారు. వార్డుల పరిధిలో ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. ఎజెండాలోని పలు అంశాలకు సంబంధించిన తీర్మానాలను ఆమోదించారు. వైస్ చైర్మన్ నాజ్మిన్ సుల్తానాతోపాటు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ధార్మికతకు మారు పేరు మధునయ్య



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

రామగుండం: ధార్మికతకు మారు పేరుగా పేరుగాంచిన పట్టణంలోని అయోధ్యనగర్‌కు చెందిన పందుల మధునయ్య(68) గుండెపోటుతో మృతిచెందారు. బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. 30 ఏళ్లుగా ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, బీజేపీలో కీలక వ్యక్తిగా కొనసాగుతూ పట్టణంలో హిందూధార్మిక కార్యక్రమాలను ముందుండి నడిపించేవారు. మధునయ్య మృతదేహానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పట్టణ ప్రముఖులు దీటి బాలరాజు, ఉస్మాన్ షరీఫ్, ఈదునూరి హరిప్రసాద్, అయోధ్య సింగ్‌ఠాకూర్, కౌశిక హరి పరామర్శించారు.

నికర లాభాల్లో 33శాతం వాటా చెల్లించాలి



మాట్లాడుతున్న కోరుకంటి చందర్

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం సాధించిన రూ.4,701కోట్ల వాస్తవలాభాలపై 33శాతం కార్మికుల వాటాగా చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల లాభాల వాటా పంచే విషయంలో ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. నికర లాభంలో 33శాతం కార్మికులకు చెల్లించాలన్నారు. గెలిపించిన ప్రజలు, కార్మికుల కోసం సీఎంతో మాట్లాడాల్సిన అవసరం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌పై ఉందన్నారు. ప్రజలకోసం, కార్మికుల కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని, ఎన్నికేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. సమావేశంలో నాయకులు మురళీధర్‌రావు, పాముకుంట్ల భాస్కర్, కృష్ణవేణి, నూతి తిరుపతి, జిట్టవేన ప్రశాంత్‌ముదిరాజ్, ఐత శివ, వేణు, అంజలి, ముద్దసాని సంధ్యారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వభూమి అన్యాక్రాంతంపై ఫిర్యాదు



ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న గ్రామస్తులు

ఓదెల: మండలంలోని జీలకుంటలోని సర్వేనెంబర్ 536/2 ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతమైందని గ్రామస్తులు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, ఓదెల తహసీల్దార్ యాకన్నకు బుధవారం ఫిర్యాదు చేశారు. జీలకుంటలోని అంబేద్కర్ కూడలి వద్ద 10గుంటల ప్రభుత్వభూమి ఉంది. ఈ భూమిలో కొంతభాగాన్ని ఇదే గ్రామానికి చెందిన రాజయ్య కుటుంబసభ్యులు ఆక్రమించుకొని అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తహసీల్దార్‌ను కోరారు. మాజీ ఎంపీటీసీ రౌతు జలపతి, దార విజేందర్, బండారి లింగయ్య, దార సతీశ్, బంగారి సారయ్య, పైడి, మల్లేశ్, సమ్మయ్య, చంద్రు, చంద్రయ్య ఉన్నారు.

టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ

పాలకుర్తి: బసంత్‌నగర్ సమీపంలో ఫోర్‌లైన్ రహదారిపై కన్నాల టోల్‌ప్లాజా వద్ద బుధవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్సై స్వామి ఆధ్వర్యంలో పోలీస్‌సిబ్బంది వాహనాలకు సంబంధించి పూర్తిస్థాయిలో పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. అదే విధంగా మద్యంతాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. ప్రతీఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై స్వామి కౌన్సెలింగ్ ఇచ్చారు.

లాభాల వాటాపై అసత్య ఆరోపణలు మానుకోవాలి



మాట్లాడుతున్న కోట రవీందర్‌రెడ్డి

రామగిరి: సింగరేణి కార్మికులకు ఇచ్చే లాభాల వాటాపై టీబీజీకేఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు. ఏపీఏలో పిట్ సెక్రటరీ మంద కొముర‌య్య అధ్యక్షతన బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. లాభాల వాటాపై టీబీజీకేఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. పలు కార్మిక సంఘాలు కార్మికులను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని, అలాంటి పనులు మానుకోవాలని హితవు పలికారు. సెంట్రల్ కమిటీ నాయకులు గడ్డం తిరుపతియాదవ్, రామరావు, బ్రాంచ్ కమిటీ కార్యదర్శులు సత్రం సమ్మయ్య, సాయికృష్ణ, మనోహర్ పాల్గొన్నారు.

బీజేపీ మెగా సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు చేస్తున్న కందుల సంధ్యారాణి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్‌లో బుధవారం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మెగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కాగా శ్రీపండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గ్రామంలో అప్పటికప్పుడు ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు చేశారు. పార్టీ నాయకులు కందుల సంతోష్, పులి నరేశ్, బందారపు సతీశ్, సంగ రాజయ్య, ఇరికిళ్ల తిరుపతి, చాంద్‌పాషా, వడ్లకొండ రామస్వామి, గట్టయ్య ఉన్నారు.

పేరపల్లిలో..

కమాన్‌పూర్: మండలంలోని పేరపల్లిలో బుధవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి హాజరయ్యారు. గ్రామానికి చెందిన యువకులు, రైతులు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. నాగారం, కమాన్‌పూర్‌లో ఇటీవల పలువురు మృతి చెందగా మృతుల కుటుంబాలను సునీల్‌రెడ్డి పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు జంగపెల్లి అజయ్, నాయకులు మచ్చగిరి రాము, మట్ట శంకర్, కొయ్యడ సతీశ్, అరుణ్, ఓంకార్, శ్రావణ్, లక్ష్మణ్, శ్రీకాంత్ ఉన్నారు.



ఎలిగేడు: ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలే అడ్డాగా కొందరు మద్యం తాగి అక్కడే ఖాళీ సీసాలను వదిలేయడంతోపాటు మద్యం మత్తులో సీసాలను పగలగొడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ధూళికట్టలోని సింగిల్‌విండో కార్యాలయంలో ఇటీవల జరిగిన వినాయక నిమజ్జనం రోజు కొందరు మద్యంతాగి సీసాలను పగలగొట్టిన ఘటన జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలపై పోలీసులు రాత్రివేళల్లో నిఘా పెట్టి నియంత్రించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మా ఫోన్ నంబర్ : 98499 71500

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి వార్తలు

క్వాలిటీ జీఎంకు సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

గోదావరిఖని: ఈనెలాఖరున ఉద్యోగ విరమణ చేయనున్న క్వాలిటీ జీఎం కె.వెంకటేశ్వర్‌రావును బుధవారం బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య సన్మానించారు. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. నాయకులు గుండబోయిన భూమయ్య యాదవ్, కొమురవెల్లి విశ్వనాథ్, చిగురు లక్ష్మణ్, పూసల నరేశ్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

జీఎం కార్యాలయ పరిసరాల సందర్శన



పరిసరాలను పరిశీలిస్తున్న జీఎం జి.రఘుపతి

రామగిరి: కేంద్ర బొగ్గుమంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణివ్యాప్తంగా ఈ నెల 16 నుంచి అక్టోబర్ 31 వరకు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి సెంటనరీకాలనీలోని మార్కెట్ యార్డు, బస్‌స్టేషన్, పార్క్, జీఎం కార్యాలయ పరిసరాలను సందర్శించారు. తదుపరి గుర్తించిన ప్రదేశాలలో పరిశుభ్రత కోసం రూపొందించాల్సిన విధివిధానాలు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం, సివిల్ విభాగాదిపతి పి.రాజేంద్రప్రసాద్, డీవైపీఎం గుర్రం శ్రీహరి, అటవీ అధికారి బి.కళ్యాణ్, సూపర్‌వైజర్ యాకుబ్ పాషా పాల్గొన్నారు.

వాస్తవ లాభాలు ప్రకటించాలి



మాట్లాడుతున్న నర్సింహారావు

గోదావరిఖని: వాస్తవ లాభాలను ప్రకటించేలా ఒత్తిడి చేయాల్సిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం, ప్రభుత్వంతో అంటకాగుతున్నాయని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు ఆరోపించారు. జీడీకే–11గనిపై బుధవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. నికరలాభాన్ని స్థూల లాభంగా ఏఐటీయూసీ నాయకులు చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలియజేసి కంపెనీపై ఒత్తిడి తీసుకొచ్చి నికర లాభంపై 33శాతం కార్మికులకు వాటా ఇప్పించాల్సిన బాధ్యత గెలిచిన సంఘాలకు ఉందన్నారు. నాయకులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోట నరహరిరావు, ఆసరి మహేశ్, జెల్లా గజేంద్ర, జంగపల్లి మల్లేశ్ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం



సన్మానిస్తున్న ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు

రామగిరి: సింగరేణి సంస్థలో ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జీఎం కె.వెంకటేశ్వరరావు ఈ నెలఖారున ఉద్యోగ విరమణ పొందనుండగా బుధవారం జీఎం కార్యాలయంలో సన్మానించారు. ఓసీపీ–1 ప్రాజెక్టు అధికారి ఎన్.రాధాకృష్ణ, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఎస్‌వోటూ జీఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర్ బాబు, కె.యాదయ్య, ఓసీపీ–2 ప్రాజెక్టు అధికారి సీ.హెచ్.వెంకటరమణ, ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్ పాల్గొన్నారు.

జీఎంల కార్యాలయం ఎదుట టీబీజీకేఎస్ ధర్నా

గోదావరిఖని: సింగరేణి కార్మికులకు పూర్తిస్థాయి లాభాల్లో 33శాతం వాటా చెల్లించాలని కోరుతూ బుధవారం ఆర్జీ–2 జీఎం ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. యూనియన్ కార్యాలయం నుంచి జీఎం ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్‌కు టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి వినతిపత్రం అందజేశారు. టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి పాల్గొన్నారు.

ఆర్జీ–3 జీఎం కార్యాలయం ఎదుట

రామగిరి: సింగరేణి లాభాల వాటాల్లో కోత విధించిన రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం టీబీజీకేఎస్ ఆర్జీ–3 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ఆర్జీ–3 జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్ రావు, కె.వెంకటేశ్వర్లుకు వినతిపత్రాలు అందజేశారు.

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రభావిత గ్రామమైన ఎల్కలపల్లి గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఎన్టీపీసీ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు ఎల్కలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజ్‌కుమార్, హరినాథ్‌రెడ్డి, భూమయ్య బుధవారం కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీసీరోడ్లు, సోలార్ విద్యుత్ లైట్లతో పాటు పలు పనులకు నిధులు కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

• నిట్టూరు చెరువు హద్దుల నిర్ధారణకు సర్వే

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం నిట్టూరులోని పెద్దచెరువుకు హద్దులు నిర్ధారించేందుకు బుధవారం అధికారుల బృందం సర్వే చేపట్టింది. చెరువు శిఖం భూమిని ఆక్రమించుకుని సాగు చేస్తున్నారంటూ అందిన సమాచారం మేరకు సర్వేయర్లు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల బృందం సర్వే చేపట్టింది. పెద్ద చెరువు కావడంతో సర్వే కొనసాగుతోందని ఇరిగేషన్ ఏఈ నర్సింగరావు తెలిపారు.

• పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

కమాన్‌పూర్: గ్రామాల్లో ప్రతీరోజు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో లలిత అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీవో భాస్కర్, ఏపీవో లావణ్య పాల్గొన్నారు.

• అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకుడి మృతి

ఎలిగేడు: మండలంలోని లాలపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, ఎలిగేడు సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ కొప్పెర తిరుమల్‌రెడ్డి(43) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు తిరుమల్‌రెడ్డి ముఖ్య అనుచరునిగా ఉన్నారు. తిరుమల్‌రెడ్డి మృతిపై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, పలువురు నాయకులు సంతాపం తెలిపారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు, తల్లిదండ్రులు ఉన్నారు.

• ఎన్టీపీసీలో హిందీ పక్షోత్సవాల పోటీలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో హిందీ పక్షోత్సవాల సందర్భంగా పోటీలు నిర్వహించారు. తెలంగాణ ప్రాజెక్ట్ కార్యాలయంలో బుధవారం ఉద్యోగులకు సృజనాత్మకత, భాషా వ్యక్తీకరణను పెంపొందిస్తూ హిందీ పద్య పఠన పోటీలు నిర్వహించారు. సాయంత్రం ఉద్యోగ వికాస కేంద్రంలో మీడియా ప్రతినిధులకు హిందీ స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు.

• మహిళల భద్రతపై అవగాహన

మంథని: మహిళల భద్రత, సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్‌పై బుధవారం గుంజపడుగు ప్రభుత్వ పాఠశాలలో షీ టీం సభ్యురాలు స్నేహలత విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల రక్షణ కోసం షీ టీంలు నిత్యం పర్యవేక్షిస్తుంటాయని, ఎవరైనా వేధింపులకు పాల్పడితే 63039 23700 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

• చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

సుల్తానాబాద్: చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. పట్టణంలోని పుసాల రైస్‌మిల్ అసోసియేషన్ వద్ద బుధవారం సమావేశం నిర్వహించారు. 30న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొనాలన్నారు.

• కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ఆటోనగర్‌లోని యూనియన్ కార్యాలయంలో బుధవారం కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐఎఫ్‌టీయూ) జిల్లా ఉపాధ్యక్షుడు చిలుక శంకర్ మాట్లాడారు. 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు.

• చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో 30న చేపట్టనున్న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు పిలుపునిచ్చారు. యైటింక్లయిన్‌కాలనీ జీఎం ఆఫీస్ ఏరియా హౌస్ కీపింగ్ కార్మికులతో కలిసి బుధవారం చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు.

• బతుకమ్మ పండుగ స్థలం పరిశీలన

ముత్తారం: మండలంలోని ఓడేడ్‌లో బతుకమ్మ పండుగ జరుపుకునే స్థలాన్ని బుధవారం ఎంపీడీవో సురేశ్ పరిశీలించారు. ఓడేడ్ బస్టాండ్‌లో ఏటా జరిగే బతుకమ్మ పండుగ స్థలాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. సింగిల్‌విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, కాంగ్రెస్ నాయకుడు దాసరి చంద్రమౌళి ఉన్నారు.

• ముగ్గురు ఆకతాయిల రిమాండ్

రామగుండం: నిర్జన ప్రదేశంలో మద్యం సేవిస్తూ రోడ్డుపై వెళ్లే వారిపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వాహనాలను అతివేగంతో నడిపించే వారిని గుర్తిస్తూ చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు అంతర్గాం ఎస్సై బోయ వెంకటస్వామి పేర్కొన్నారు. అతిగా మద్యం సేవించి ఉన్న ముగ్గురు వ్యక్తులు బుగ్గరామస్వామి ఆలయ రోడ్డు వైపు వచ్చే వారిని తమ సెల్‌ఫోన్లలో వీడియో రికార్డు చేసి తర్వాత వారిని బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. కాగా గోదావరిఖనికి చెందిన సదరు వ్యక్తులను గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

• మండలస్థాయి కళాఉత్సవ్ పోటీలు

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించినట్లు ఫిజికల్ డైరెక్టర్ శోభారాణి తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన వారికి జిల్లాస్థాయిలో 27, 28వ తేదీ ల్లో పోటీలు నిర్వహించనున్నట్లు పీడీ పేర్కొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్: కళాఉత్సవ్ మండల స్థాయి పోటీలు మొదటిరోజు కాల్వశ్రీరాంపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం నిర్వహించారు. పోటీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వభారతి హైస్కూల్‌లో..

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణ కాలనీ విశ్వభారతి హైస్కూల్‌లో జరిగిన మండల స్థాయి కళోత్సవాలను రామగుండం మండల విద్యాధికారి జి.చంద్రయ్య ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆర్గనైజర్‌గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం జగదీశ్వర్, రామగుండం ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్, విశ్వభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ యాదగిరిగౌడ్, శ్రీనివాస్, తిరుపతి వ్యవహరించారు.

జిల్లా జట్టుకు ఎంపిక

సుల్తానాబాద్: జిల్లా వాలీబాల్, కబడ్డీ జట్టుకు సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు సెయింట్ మేరీ స్కూల్ కరస్పాండెంట్ కాసు షౌరెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో బుధవారం ఎంపికైన అండర–14 విద్యార్థులను అభినందించారు.